ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

ప్రజాజ్యోతి
నిజామాబాద్
కామారెడ్డి
మంగళవారం, డిసెంబర్ 2, 2025
పేజీలు : 5

## గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో

# బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధం




### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 1. (ప్రజాజ్యోతి)
జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సాధారణ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి తో కలసి సోమవారం నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.


గ్రామ పంచాయితీ సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, పోలింగ్ లో వినియోగించే బ్యాలెట్ బాక్సుల పంపిణీ, భద్రత, నిల్వ, రవాణా, సీలింగ్ వంటి అన్ని అంశాల పై గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తు ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండ పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని ఎన్నికల సాదారణ పరిశీలకులు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమావేశ నిర్వహించారు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తీసుకున్న చర్యలు, ఎన్నికల పోలింగ్ వరకు తీసుకోవాల్సిన చర్యలు, రెండవ విడత నామినేషన్ ప్రక్రియ రేపటి తో ముగియనున్నందున చేపడుతున్న చర్యలు పై నోడల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ, మెటీరియల్ మేనేజ్మెంట్ ,ఎన్నికల సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం, ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించి ప్రతిరోజు నివేదికలు పంపే విధంగా ఎం సి సి నోడల్ అధికారి, అభ్యర్థులు ఖరారు అయిన తర్వాత అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన వివరాలు రిపోర్టులను ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి ,బ్యాలెట్ పేపర్లను బ్యాలెట్ అధికారి చూడాలని, రాజకీయ ప్రకటనలకు

మిగతా 2 లో..



# ఎన్నికలు బహిష్కరిస్తాం





**ధర్పల్లి :డిసెంబర్/1 (ప్రజా జ్యోతి)**
ధర్పల్లి మండల్ మోదిన్ సాబ్ బాయి తాండ వాసులు మోసం చేశారు కొత్తగా తాండ గ్రామపంచాయతీగా ఏర్పడినప్పుడు రెండు తాండాలను కలిపి ఒక గ్రామ పంచాయతీ చేశారుఅప్పుడు బాండ్ పేపర్ పై మొదటిసారి మేం సర్పంచ్ గా చేస్తాం రెండోసారి మీకు ఇస్తాం అని ఒప్పందం చేసి బాండ్ పేపర్ పై రాసిచ్చి ఇప్పుడు మోసం చేస్తున్నరు ఎస్టీల అభివృద్ధి కి కెసిఆర్ ఎస్టి గ్రామపంచాయతీ ల ఏర్పాటు చేసినప్పుడు చేరుతండ, మోదీ సాబ్ బాయ్ తండా లు ఒక జిపిగా ప్రకటించిన సందర్భంలో చేరుతండ కి మోదిన్ సాబ్ తండాకి మధ్యలో మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నారు గాని గ్రామపంచాయతీ చేరు తండలో ఏర్పాటు చేయాలని మేము ఎంత ప్రయత్నించినా వారు ఒప్పుకోకుండా వారి తండాలోనే

మిగతా 2 లో..

# బ్యాంకుల బాట పట్టిన అభ్యర్థులు

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్01(ప్రజాజ్యోతి):**
స్థానిక సంస్థల నామినేషన్ పక్రియ నేపథ్యంలో సర్పంచ్,వార్డు సభ్యులుగా పోటీ చేయాలనుకొనే అభ్యర్థులు ఎన్నికల సంఘ నిబంధనల ప్రకారం జీరో బ్యాలెన్స్ ఉండాలనే నిబంధనలతో సోమవారం అభ్యర్థులు బ్యాంకులు వద్ద బారులు తీరారు. దింతో మండల కేంద్రంలోని బ్యాంకులు రద్దీగా మారాయి. సర్పంచ్,వార్డు సభ్యులుగా పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల వ్యయ పరిశీలన కోసం అభ్యర్థులకు కొత్త బ్యాంకు అకౌంట్? ఉండాలని అధికారులు తెలుపడంతో,గందరగోళం ఏర్పడంతో. దీనితో అభ్యర్థులంతా బ్యాంకులను ఆశ్రయిస్తున్నారు. మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ లో సోమవారం దరక్షతులను అందించిన వారికీ 80 జీరో ఖాతాలను అభ్యర్థులకు అందించామని మేనేజర్ సతీష్ రెడ్డి తెలిపారు.



# గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ, సోషల్ మీడియా ద్వారా నిర్వర్తించే విధులు సంబంధిత అధికారి పర్యవేక్షించాలనినోడల్ అధికారులు మరోసారి వారికి కేటాయించిన విధులను పై అవగాహన చేసుకోని ఎన్నికల నియమ ,నిబంధనలను క్షుణ్ణంగా చదివి ఎక్కడ తప్పులు దొర్లకుండా విధులు నిర్వహించాలని,అధికారులు, టెక్నికల్ టీములు, రవాణా విభాగం, ఎన్నికల శాఖ సిబ్బందికి తమ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ఎన్నికల నియమ. నిబంధనలు పాటించాలని ఆన్నారు.

బ్యాలెట్ బాక్స్‌ల సంఖ్య%–%అందుబాటు%–%నాణ్యత తనిఖీ

ప్రతి మండలానికి అవసరమైన బ్యాలెట్ బాక్స్ లను లెక్కించి జాబితా ఖరారు చేయాలి. పాడైపోయిన, వినియోగయోగ్యం కాని బాక్స్ లను వెంటనే మార్చాలి. బాక్స్ ల లాక్‌లు, స్లాట్‌లు, సీల్ పాయింట్లు సక్రమంగా పనిచేస్తున్నాయా నిర్ధారించాలి.

భద్రత %ు% నిల్వ

బ్యాలెట్ బాక్స్‌లు డిపాజిట్ కేంద్రాలలో 24ఐ7 భద్రతతో భద్రపరచాలి. సీసీ కెమెరా పోలీసు పహారా తప్పనిసరి.

ఏ విధమైన అనధికార ప్రవేశం ఉండకూడదు. రవాణా సన్నాహాలుపోలింగ్ రోజు బాక్స్‌లను సురక్షితంగా పోలింగ్ స్టేషన్లకు తరలించడానికి ప్రత్యేక రవాణా ప్రణాళిక సిద్ధం చేయాలి, రవాణా వాహనాలకు జిపిఎస్, సెక్యూరిటీ సిబ్బంది, సీల్డ్ వాహనాల వినియోగం పరిశీలించాలి.

పోలింగ్ అనంతరం బాక్సుల రిసీవ్ ,స్ట్రాంగ్ రూం ఏర్పాట్లు

పోలింగ్ ముగిసిన తర్వాత ప్రొసీడింగ్ ఆఫీసర్స్ నుండి బాక్సులను స్వీకరించే కౌంటర్లు సిద్ధం చేయాలి, పార్టీ ఏజెంట్లు సమక్షంలో సీలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలి. శిక్షణ %ు% అవగాహనపిఓలు, ఏపీవోలు, పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్స్ వినియోగం, సీలింగ్, ప్యాకింగ్ విధానం పై ఇస్తున్న ప్రత్యేక శిక్షణ లో అన్ని అంశాల పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ స్థాయి అధికారులందరూ బ్యాలెట్ పేపర్లు %ు% బాక్స్ హ్యాండ్లింగ్‌లో ఏ తప్పిదం జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు . ఈ సమావేశం లో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, సీఈఓ చందర్, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## సెలవు లో వెళ్లిన కమ్మర్ పల్లి యూనియన్ బ్యాంకు అధికారులు..

**మొదలైన నామినేషల ప్రక్రియ. ఇబ్బందులో ఆశవహులు.**




**కమ్మర్ పల్లి డిసెంబర్ 1,ప్రజా జ్యోతి.**

కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేయడంతో నామినేషన్ దాఖలు కోసం తప్పనిసరిగా ఓపెన్ చేయాల్సిన జీరో అకౌంట్ల విషయంలో అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

డిసెంబర్ 3న నామినేషన్ల ప్రారంభం కావడంతో చాలామంది ఆశావహులు సోమవారం కమ్మర్‌పల్లి యూనియన్ బ్యాంకు కార్యాలయానికి చేరుకున్నారు. అయితే, అక్కడ అకౌంట్ ఓపెన్ చేసే సంబంధిత అధికారులు సెలవుల్లో ఉన్నారని బ్యాంక్ సిబ్బంది స్పష్టం చేయడంతో అభ్యర్థులు ఒక్కసారిగా అసహనానికి గురయ్యారు. ముందస్తు సమాచారం లేకుండా ఎన్నికల వేళ కీలక సేవలు నిలిచిపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నామినేషన్ ప్రక్రియకు అవసరమైన బ్యాంకు ఖాతా తెరవడానికి మరొకరోజు వేచి చూడాల్సి రావడం తమకు తీవ్ర ఇబ్బంది కలిగించిందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 3 వ తేదీ వరకు అధికారులు ఇద్దరు సెలవు లో వున్నారని సిబ్బంది తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన రోజునుంచే బ్యాంకులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వెంటనే జీరో అకౌంట్ ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ముదక్‌పల్లి సర్పంచ్ పదవికి నరేష్ నామినేషన్

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 1 (ప్రజా జ్యోతి)**

మోపాల్ మండలం ముదక్ పల్లి గ్రామంలో స్థానిక స్వయంపాలన ఎన్నికల జోరు ఊపందుకుంది. సర్పంచ్ పదవికి పట్టభద్రుడు నరేష్ సోమవారం అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధిని తన ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్న నరేష్, ప్రజల్లో విశ్వాసం నింపేలా మద్దతుదారుల నడుమ నామినేషన్ పత్రాలు సమర్పించారు. గ్రామ ప్రజలను ఉద్దేశిస్తూ నరేష్ మాట్లాడుతూ

“ముదక్‌పల్లిని అన్ని విధాలా అభివృద్ధి చెందే గ్రామంగా తీర్చిదిద్దడం నా కర్తవ్యం. వాగ్దానాలకే కాదు, పనులకు ప్రాధాన్యం ఇస్తాను. నాకు అవకాశం ఇస్తే గ్రామానికి శాశ్వత పరిష్కారాలు చూపించడం నా బాధ్యత” అని హామీ ఇచ్చారు.

తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, పేదల సంక్షేమం, యువత ఉపాధి అవకాశాలు వంటి కీలక అంశాలపై ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వస్తున్నట్లు ఆయన మద్దతుదారులు పేర్కొన్నారు. నామినేషన్ కార్యక్రమంలో నరేష్ అనుచరులు, యువత, గ్రామ పెద్దలు పాల్గొని ఐక్యతను ప్రదర్శించారు. ముదక్ పల్లిలో ఈ నామినేషన్‌తో ఎన్నికల రంగం మరింత చురుగ్గా మారింది.



## సిరికొండ మండలంలో నామినేషన్లకు భారీ స్పందన



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 1 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలో పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఆదివారం ప్రారంభమైన వెంటనే భారీ స్పందన లభించింది. మొత్తం 30 గ్రామ పంచాయతీలకు చెందిన అభ్యర్థులు ఉత్సాహంగా నామినేషన్లు దాఖలు చేస్తూ ఎన్నికల కదలికలు మండలాన్ని రాజకీయ వాతావరణంతో సందడిగా మార్చేశారు. ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారంసర్పంచ్ నామినేషన్లుఆదివారం: 16సోమవారం: 61 మొత్తం: 77. సిరికొండ మండలంలో సర్పంచ్ స్థానాలకు ఈ స్థాయిలో నామినేషన్లు రావడం స్థానిక రాజకీయాలు ఎంత చురుగ్గా ఉన్నాయో స్పష్టం చేస్తోంది.

వార్డు మెంబర్ నామినేషన్లు

ఆదివారం: 17 సోమవారం: 197 మొత్తం: 214. 264 వార్డుల కోసం రెండురోజుల్లోనే 214 దరఖాస్తులు రావడం గ్రామస్థాయిలో పోటీ ఎంత హోరాహోరీగా ఉండబోతోందో తెలియజేస్తోంది.

ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన దగ్గర నుంచి అభ్యర్థులు, వారి మద్దతుదారులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పంచాయతీ కార్యాలయాలకు తరలివచ్చి నామినేషన్లు వేస్తున్న దృశ్యం మండల కేంద్రంలో రాజకీయ ఉత్సాహాన్ని పెంచింది.

## కొండాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా మానస శ్రీధర్ నామినేషన్



**నిజామాబాదు రూరల్: డిసెంబర్, 1 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో స్థానిక ఎన్నికల సంబురం మరింత ఊపందుకుంది. సర్పంచ్ అభ్యర్థిగా మానస శ్రీధర్ సోమవారం అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ ప్రజలతో కలిసి నామినేషన్ కేంద్రానికి చేరుకున్న శ్రీధర్, అభివృద్ధి పట్ల తన కట్టుబాటును స్పష్టంగా తెలియజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన మానస శ్రీధర్“గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించడానికి నేను అన్నివేళలా అందుబాటులో ఉంటాను. పారదర్శక పాలన, శాశ్వత అభివృద్ధి, గ్రామ ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం ు ఇవే నా ప్రాధాన్యతలు. నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి%ా% కొండాపూర్ అభివృద్ధి వేగం పెరుగుతుంది” అని తెలిపారు. తాగునీరు, మురుగు సమస్యలు, రహదారులు, విద్యుత్ సదుపాయాలు, పేద కుటుంబాల సంక్షేమం, యువతకు అవకాశాలు వంటి అంశాల్లో ప్రత్యేక చర్యలు చేపడతానని ఆయన వెల్లడించారు. నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న, ఆకుల జగన్, కిషోర్ గౌడ్, గౌసుద్దీన్, చంద్ర గౌడ్, ఎల్లయ్య, ఫరూక్, రహీం, చక్కర్ల వినయ్, వివేక్, అనిల్ తదితరులు పాల్గొని మానస శ్రీధర్‌కు మద్దతు తెలిపారు. కొండాపూర్ గ్రామ రాజకీయాలు మానస శ్రీధర్ నామినేషన్‌తో మరింత రంగు పులుముకున్నాయి

## ఎన్నికలు బహిష్కరిస్తాం


(మొదటి పేజీ తరువాయి)

జిపి భవనం ఏర్పాటు చేయడం జరిగింది. అప్పుడు సర్పంచ్ గా మేము అంటే మేము అని అనుకోని గొడవ జరిగితే ఇద్దరి మధ్యన మద్దూల్ తండా పెద్దమనుషుల సమక్షంలో సర్పంచిగా ఒకసారి మీరు ఒకసారి మేము అంటూ బాండ్ పేపర్ రాసి ఒప్పందం చేసుకున్నాం వారు సర్పంచిగా ఉన్నప్పుడు మాకు ఎలాంటి అభివృద్ధి పనులు గాని పథకాలు గాని ఇవ్వలేదు

ఇప్పుడు ఎన్నికల నేపథ్యంలో మేమే సర్పంచిగా పోటీ చేస్తామని మోదిన్ సాబ్ తండా వాళ్ళు ఐదు లక్షల రూపాయలకు బాలు నాయక్ వేలం పాట పాడి పేరు ప్రకటించుకోవడం జరిగింది. మేము కూడా ఆ జిపిలో భాగమే మరి మమ్మల్ని అడగకుండా ఏకగ్రీవమంటూ వేలం ఎలా వేసుకుంటారని ప్రశ్నిస్తూ వారిపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపీడీవో లక్ష్మారెడ్డికి చెరువు తాండ వాసులు ఈరోజు వినతి పత్రం ఇవ్వడం జరిగింది

అంతేకాకుండా ఆర్డీవో, కలెక్టర్ లను కూడా కలవనునట్టు చెరుతాండవారు అంటున్నారు ఈ కార్యక్రమంలో చేరుతండ పెద్దమనుషులు మూడవత్ అన్వేష్, గంగాధర్, రతన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## అండర్-20 కబడ్డీ జట్టుకు కెప్టెన్‌గా సిరికొండ వెలుగురాలు గుండెల మేఘన




**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 1 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా అండర్–20 బాలికల కబడ్డీ జట్టుకు సిరికొండ మండలం హుస్సేన్ నగర్‌కు చెందిన ప్రతిభావంతి క్రీడాకారిణి గుండెల మేఘన కెప్టెన్‌గా ఎంపికై మరోసారి స్థానికంగా గర్వకారణమైంది. ఈ విషయాన్ని ఆమె తండ్రి గుండెల శోభన్ ఆనందంతో ప్రకటించారు. గతంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని తన ప్రతిభను చాటిన మేఘన, అదే జోష్‌తో ఆదివారం నిజామాబాద్ డిఎస్ గ్రౌండ్‌లో జరిగిన జూనియర్ బాలికల సెలక్షన్ ట్రయల్స్‌లో మెరిసింది. జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారిణుల మధ్య జరిగిన పోటీల్లో 22 మంది అత్యుత్తమ బాలికలను ఎంపిక చేయగా, వారిలో మేఘన కెప్టెన్‌గా నిలవడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఈనెల 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు నల్గొండలో జరిగే ఇంటర్ డిస్ట్రిక్ట్ అండర్%–%20 కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో నిజామాబాద్ జట్టును మేఘన నడిపించనుంది. జిల్లాకు ప్రాతినిధ్యం వహించే జట్టును బలోపేతం చేసేందుకు ట్రయల్స్ సందర్భంగా క్రీడాకారిణుల్లో ఉత్సాహం కనిపించింది. ఆమె పుట్టిన హుస్సేన్ నగర్ గ్రామంలో ఆనందోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి లింగయ్య, గంగాధర్ రెడ్డి పాల్గొని ఎంపికైన జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ముషీన్‌నగర్‌లో బిజెపి బి ఆర్ ఎస్ కార్యకర్తలు భారీగా కాంగ్రెస్‌లో చేరిక

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 1 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలం ముషీన్ నగర్‌లో రాజకీయ వేడి మరో మలుపు తిరిగింది. బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి పిపావత్ లష్కర్, బిజెపి యువ నాయకుడు మాలవత్ సురేష్ చందర్, మరో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ పట్టాభిషేకం చేసుకున్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి కార్యకలాపాలు తమకు ఆకర్షణగా మారడంతో పార్టీ మార్పు నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సూచనల మేరకు, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా చేరిన నేతలకు కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కొత్తగా చేరిన నాయకులు పార్టీ బలం పెంచే దిశగా కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు సంతోష్ నాయక్, రూరల్ యువజన అధ్యక్షుడు తూంపల్లి మహేష్, సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి, మాజీ ఎంపిటిసి నౌసిలాల్,గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్, ధోని మోహన్, రమేష్ మోహన్ తదితరులు పాల్గొని కొత్తగా చేరిన నాయకులకు అభినందనలు తెలియజేశారు.



# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడానికి అడ్డుకున్న పోలీసులు





**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 1. (ప్రజాజ్యోతి)**

నల్గొండ జిల్లాలో బీసీ సర్పంచ్ అభ్యర్థి భర్తకు మూత్రం తాగించిన ఘటనపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ భగ్గుమంది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దిష్టిబిమ్మను తగులబెట్టేందుకు రాజ్యాధికార పార్టీ నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. మంత్రి దిష్టిబొమ్మను తీసుకువస్తున్న పార్టీ నాయకుల చేతిలోనుంచి లాక్కుని ఓ కానిస్టేబుల్ పరుగెత్తాడు. దాంతో అందరూ షాక్ అ-య్యారు. తాము సీఎం దిష్టిబొమ్మ తగులబెట్టడం లేదని, మంత్రి దిష్టిబొమ్మ అని చెప్పినా పోలీసులు వినిపించుకోలేదు. పార్టీ నాయకులు మంత్రి చిత్రపటానికి సంబందించిన కాగితాలు దహనం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు పెట్రోల్ బాటిల్, కాగితాలను లాక్కున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాహెర్ మాట్లాడుతూ.. ఒక బీసీ సర్పంచ్ అభ్యర్థి భర్త యాదగిరిపై అగ్రవర్ణాల పెద్దలు ప్రవర్తించిన తీరు సరికాదన్నారు. ఇది బీసీలను అనగదొక్కే కుట్ర అని పేర్కొన్నారు. సంబంధిత ఘటనకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బాధ్యత వహించాలని, తక్షణమే మంత్రిని క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ వస్తే అగ్రవర్ణాలు తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. బీసీల పట్ల ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమని, బీసీలకు తమ పార్టీ అధ్యక్షుడు మల్లన్న అండగా ఉంటారని తెలిపారు. బీసీలు రాజ్యాధికారం చేపట్టే దిశగా ప్రజలు ఆలోచించి ఓటు వేసి అగ్రవర్ణాల పెత్తనాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్కల సంతోషి, టౌన్ ప్రెసిడెంట్ మామిండ్ల సిద్దరాములు, రాజంపేట అధ్యక్షుడు అనిల్, బిక్కనూర్ అధ్యక్షుడు సాయిచంద్ర కిరణ్, మాహిళా నాయకులు స్వాతి, నవీన, సమత, జావీద్ పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసి చూపిస్తా ఆశీర్వదించండి

## అభ్యర్థి నోముల సందీప్





**రామారెడ్డి డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి)**

రామారెడ్డి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నోముల సందీప్ బీఫార్మసీ యువకుడు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది. నోముల సందీప్ మాట్లాడుతూ ఆశతో ఉన్నవారికి అధికారం ఇస్తే దోచుకుంటారు. ఆలోచనతో ఉన్న వారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారు. గ్రామాభివృద్ధి ఉద్దేశంతో ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముందుండి మీ సమస్యలే నా సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని, అన్ని రంగాల వర్గాల వారికి అనుకూలంగా సేవలందిస్తానని కుల మత జాతి విభేదాలు లేకుండా అందరిని సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని ఆత్మగౌరవంతో సమాజ సేవకు ముందుకు వచ్చను మీరందరూ పెద్ద మనసు చేసుకొని సర్పంచ్ గా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేయిస్తాను, రాజకీయంగా, ఆర్థికంగా,సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిస్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్థమైన సేవలను అందించడంలో ముందు ఉంటానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామస్తులను కోరారు. అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# పాఠశాలల తనిఖీల్లో ఘనుడు

**– మండల విద్యాధికారి రాజా గంగారెడ్డి**
**– పరీక్షలు ఆసన్నమవుతుండడంతో పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ**
**– ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచన**





**భిక్కనూరు, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండల కేంద్రంలోని కొత్తపేట ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి రాజగంగారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాతృభాషలో విద్యార్థుల పుస్తక పఠన సామర్థ్యాలను పరిశీలించారు. అన్ని తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల చేత మాతృభాషలో పాఠ్యంశాలను పఠనం చేయించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించడం జరిగింది. ప్రస్తుతం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన జరుగుతుండడం వల్ల విద్యార్థుల్లో తెలుగు చదవడం రాయడం స్పష్టంగా రావాలని, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల కు సూచనలు చేశారు అంతేకాకుండా విద్యార్థుల పరీక్ష పత్రాలు వర్క్ బుక్స్ మరియు రిజిస్టర్ లను పరిశీలించారు పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉందా లేదా అని పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేందర్ గౌడ్, సాహ ఉపాధ్యాయులు దినేష్ కుమార్, పాఠశాల చైర్మన్ భక్తుల గంగ లక్ష్మి పాల్గొన్నారు.

# గాంధారిలో నామినేషన్ల దుమారం










**గాంధారి డిసెంబర్ 1(ప్రజాజ్యోతి)**

గాంధారి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ పెరుగుతోంది. తాజా మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్ భార్య రేణుక నామినేషన్ వేయడంతో రాజకీయ వాతావరణం మార్మోగింది. గత ఎన్నికల్లో సర్పంచ్ స్థానానికి పోటీ చేసి ఓడిన తూర్పు రాజులు భార్య రాజశ్రీ కూడా ఈసారి బరిలోకి దిగుతున్నారు. ఇప్పటికే గ్రామపంచాయతీకి రెండు నామినేషన్లు చేరడంతో గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది. సోమవారం ఏకాదశి కావడంతో అభ్యర్థుల అనుచరులు, బంధువులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో నామినేషన్ కేంద్రానికి తరలివచ్చి ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. గ్రామంలో ఎవరికి గెలుపు వరమవుతుందో అన్న ఆసక్తి పెరిగింది. ప్రచార వ్యూహాలు, స్థానిక సమీకరణాలు, కులాభిమాన అంశాలు ఈ సారి కీలకంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# పల్లెబోగూడ తండా సర్పంచ్ ఏకగ్రీవం



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్01(ప్రజాజ్యోతి)**



నాగిరెడ్డిపేట్ మండలంలోని పల్లెబోగూడ తండా సర్పంచ్ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. సోమవారం గ్రామంలోని గ్రామస్థుల సమక్షంలో సర్పంచ్, ఉపసర్పంచ్ తో పాటు వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికకు తీర్మానం చేశారు. .సర్పంచ్ గా ధనావత్ పార్వతి బాయి, ఉపసర్పంచ్ గా ధనావత్ వనితను ఏకగ్రీవంగా ఎన్నికకు తీర్మానించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పాలక వర్గ సభ్యులు సింగిల్ నామినేషన్ వేయాలని నిర్ణయించినట్లు గ్రామస్థులు తెలిపారు.

# అక్రమ నిర్మాణాల కూల్చివేతలు





**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 1. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి పట్టణంలోని సోమవారం వీక్లీ మార్కెట్ ఏరియా సర్వేనెంబర్ 6 లో మున్సిపల్ స్థలాన్ని కొంతమంది ప్రైవేట్ వారు ఆక్రమించుకొని చాలాకాలంగా వ్యాపారాలను నిర్వహిస్తూ కబ్జాలకు పాల్పడిన వారికి ఆక్రమణలను తొలగించవలసిందిగా మునిసిపాలిటీ వారు నోటీసులు జారీ చేసినప్పటికిని స్పందించక పోవడంతో డిస్టిక్ టాస్క్ ఫోర్స్ టీం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 6 గంటల నుండి ఆక్రమణలను జెసిబి ల సహాయంతో తొలగింపు కార్యక్రమాలను చేపట్టడం జరిగింది ఇందులో మున్నూరు కాపు సంఘం వారు కోర్టు నుండి స్టే పొందిన కారణంగా వారి బిల్డింగును వదిలి మిగతా ఆక్రమణలను పూర్తిగా తొలగించడం జరిగింది మరియు ఆక్రమణలను తొలగించిన స్థలాన్ని స్వాధీనపరచుకొని ఫెన్సింగ్ ఏర్పాటు చేయుటకు చర్యలు చేపట్టడం జరిగింది. మరియు ఇకపై ఎవరైనా ఇట్టి అక్రమములకు పాల్పడినట్లైతే కఠిన చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆర్డిఓ కామారెడ్డి ఎమ్మార్వో కామారెడ్డి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ కామారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ,మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కామారెడ్డి, మండల సర్వేయర్ లు బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు శానిటరీ ఇన్స్పెక్టర్లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధారి నామినేషన్ సెంటర్లను పరిశీలించిన తహసీల్దార్ రేణుక చౌహన్, ఎస్.ఐ ఆంజనేయులు

**గాంధారి, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని నామినేషన్స్ స్వీకరణ కేంద్రాన్ని సోమవారం ఉదయం స్థానిక తహసిల్దార్ రేణుక చౌహన్, ఎస్ఐ ఆంజనేయులు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిర్బంధం లేకుండా సాగేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తహసిల్దార్ రేణుక చౌహన్ మాట్లాడుతూ, అభ్యర్థులు మరియు వారి ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు?గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా పోలీసు సిబ్బందిని అదనంగా మోహరించినట్టు పేర్కొన్నారు. నామినేషన్ హాలులో తాగునీరు, వేచి కూర్చునే ఏర్పాట్లు, హెల్ప్‌డెస్క్, మార్గదర్శక బోర్డులు ఏర్పాటు చేశామని వివరించారు. ఎస్.ఐ ఆంజనేయులు మాట్లాడుతూ, నామినేషన్ సమయంలో చట్టవిరుద్ధ ప్రవర్తన, అనుమానాస్పద కదలికలను కట్టుదిట్టంగా పర్యవేక్షించేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అభ్యర్థులు, కార్యకర్తలు శాంతి భద్రతలు కాపాడేందుకు సహకరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది, ఎన్నికల సహాయక సిబ్బంది పాల్గొన్నారు.



## రెండో రోజు నామినేషన్ల జోరు

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్01(ప్రజాజ్యోతి)**

గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం జోరుగా సాగుతోంది. నాగిరెడ్డిపేట్ మండలంలో సర్పంచ్, వార్డుసభ్యుల పదవుల కోసం అన్ని గ్రామాల్లో పోటాపోటీగా నామినేషన్లను దాఖలు చేస్తున్నారు. రెండవ రోజు నామినేషన్ల స్వీకరణలో భాగంగా ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలలో 27 గ్రామపంచాయతీలకు గాను సోమవారం సర్పంచ్ పదవులకు 44 నామినేషన్లు,వార్డు సభ్యులకు 75 నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో లలితా కుమారి తెలిపారు. సర్పంచ్ స్థానాల కోసం ఆత్మకూర్ -2, బంజారాతండా-3,బేజ్జం చెరువు తండా-1,బొల్లారం-1,చిన్నఆత్మకూర్-2, చినూర్-3,ధర్మారెడ్డి-1,గోపాల్ పెట్-6,జానకంపల్లి-1, గోలిలింగాల-2,జలాల్ పూర్-3,కన్నారెడ్డి-1,లింగంపల్లి కలాన్-1,మాల్తుమ్మెద -1,తాండూర్-2,మెట్లకుంట తండా-3,నాగిరెడ్డిపేట్-3,పల్లెబొగుడ తండా-1, పోచారం-2రాఘవపల్లి-2,వెంకంపల్లి -1,వాడి-2 నామినేషన్లు దాఖలయ్యాయని ఎంపీడీఓ తెలిపారు. నేటితో నామినేషన్ల గడువు ముగియనున్నది. దీంతో చివరిరోజు నామినేషన్ల అత్యధికంగా వేసే అవకాశాలుంటాయని భావిస్తున్నారు.




## 40వ వార్డులో వోల్టేజ్ సమస్యను తీర్చాలి

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 1. (ప్రజాజ్యోతి)**

40, వార్డులో కరెంటు లో వోల్టేజ్ గురించి కాలనీలో కొత్త ఇల్లు కట్టుకోవడం వల్ల మరియు పాత భవనాల పైన ఇల్లులు కట్టడం వల్ల లో వోల్టేజ్ సమస్యలు రావడం జరుగుతుంది 40.వార్డులో హనుమాన్ టెంపుల్ వెనుక ఒక ట్రాన్స్ఫార్మర్ మరియు పాత గంప గోవర్ధన్ సతీష్ ఇంటి చౌరస్తాలో ఉన్న ఈ రెండే ట్రాన్స్ఫార్మర్లు ఉన్నాయి కావున ఎలక్ట్రిసిటీ ఏ ఈ ని, మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో ఉన్న ఈ విద్యుత్ వోల్టేజ్ సమస్య గురించి వివరించి పార్సి రాములు ఫంక్షనల్ వెనకాల శివాలయం దగ్గర కొత్త ట్రాన్స్ఫారం పెట్టాలని ఎలక్ట్రిసిటీ కి వినతిపత్రం సోమవారం ఇవ్వడం జరిగింది.




## క్యాసంపల్లి తండాలో సర్పంచ్ అభ్యర్థిగా విశ్లావత్ అనిత







**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 01 ప్రజా జ్యోతి**

సేవాలాల్ మహారాజ్ దేవాలయం నిర్మాణం సంవత్సరంలో కంప్లీట్ చేస్తాము, సేవాలాల్ మహారాజ్ క్యాసంపల్లి చౌరస్తా దగ్గర విగ్రహం నిర్మాణం చేస్తాము, నూతనంగా గ్రామపంచాయతీ, సీసీ రోడ్డు నిర్మాణం, మరియు, అలాగే సీసీ కెమెరా, మరుగుదొడ్లు లేని ఇల్లునకు మరుగుదొడ్లు నిర్మాణం చేస్తాం, నాలుగు బర్లు గాని, ఎద్దులు గాని, అవిటికి ఉండడానికి చిన్న షెడ్డు కూడా కల్పిస్తాము, కొన్నిచోట్ల కొత్తగా ఇందిరమ్మ ఇల్లు పనులు నడుస్తుంది గనుక అవిటికి 30 మీటర్ల కన్నా ఎక్కువ విద్యుత్ తీగలు ఉంటే గ్రామపంచాయతీ నుంచి ఒక స్తంభాన్ని ఏర్పాటు చేస్తాము, సోలార్ లైట్స్, రైతు కష్టానికి ఎప్పుడు అండగా నిలబడుతాము, ప్రజల పట్ల ఎప్పుడు తోడు ఉంటాము, కలెక్టర్ గారికి ఎంత తగ్గింపు ఉందో నాకు కూడా అంతే తెగింపు ఉంది మన ఊరికి పనులు చేస్తానని. నా విజయానికి మీరు అండగా నిలబడతారని మనస్ఫూర్తిని కోరుకుంటున్నాను.

## నామినేషన్ల పక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

### –ఆర్డీవో పార్థసింహారెడ్డి



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్01(ప్రజాజ్యోతి)**


పంచాయితీ ఎన్నికల నామినేషన్ పక్రియ పారదర్శకంగా సమర్థవంతగా నిర్వహించాలని ఆర్డీవో పార్థసింహారెడ్డి అన్నారు. రెండవ విడత ఎన్నికలలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని నాగిరెడ్డిపేట్ పంచాయితీ కార్యాలయంలో నామినేషన్ల పక్రియను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి తప్పిదాలకు తావు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అనంతరం పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దు ప్రాంతమైన పోచారం గ్రామంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు,మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఆర్డీవో వెంట తహాశీల్దార్ శ్రీనివాస్ రావు,ఎంపీడీఓ లలితా కుమారి ఉన్నారు.

## ఎన్నికలవేళ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

### - పార్టీని వీడుతున్న సీనియర్ నేతలు

**బిక్కనూరు డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి)**

బిక్కనూరు మండలంలోని అంతం పల్లి గ్రామ సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్ స్వరూప సిద్ధరాములతో పాటు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోచయ్యా, లింభారెడ్డి, యాచం సురేష్ గుప్త, రాజిరెడ్డిలు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ సీనియర్ నేతలు పార్టీని వీడడం అధికార పార్టీని కొంత కలవరానికి గురి చేస్తుంది.



# తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం








**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 1 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ విశ్వవిద్యాలయ లో ఆర్ట్స్ కళాశాల కెమెరాల్లో ఈరోజు మధ్యాహ్నం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం 1 డిసెంబర్ 2025న తెలంగాణ యూనివర్సిటీలో ఏన్ ఎస్ ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థుల సక్రియ పాల్గొనికతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ యూనిట్%–××% ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అహ్మద్ అబ్దుల్ హలీమ్ ఖాన్ నేతృత్వం వహించి సమన్వయం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి %–% ప్రొ. బి. వి. నాగమోహన్ రావు గారు, హెడ్, ఫోరెన్సిక్ సైన్స్ అండ్ టాక్సికాలజీ విభాగం, ప్రభుత్వ వైద్య కళాశాల, నిజామాబాద్ విచ్చేసి అధ్యక్షత వహించారు. తన ప్రసంగంలో ఆయన హెచ్ ఐ వి/ ఏఐడీఎస్ పై అవగాహన, నిరోధక చర్యలు, బాధ్యతగల ఆరోగ్య ప్రవర్తన, మరియు ఎయిడ్స్‌తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల కరుణ, సహానుభూతి మరియు మద్దతు అవసరాన్ని హృదయపూర్వకంగా వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులకు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించబడింది. ప్రతి సంవత్సరం డిసెంబర్ 1న హెచ్ ఐ వి/ ఏ ఐ డి ఎస్ పై ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంపొందించడం, ఎయిడ్స్‌తో జీవిస్తున్న వారికి మద్దతు తెలియజేయడం మరియు ఎయిడ్స్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. ఈ దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) 1988లో తొలి సారిగా ప్రకటించింది మరియు ప్రపంచవ్యాప్తంగా అత్యంత కీలకమైన ఆరోగ్య అవగాహన దినాలుగా గుర్తించబడింది. కార్యక్రమం ప్రధానంగా క్రింది అంశాలపై దృష్టి సారించింది: హెచ్ఐవి వ్యాప్తి, నిరోధకత, పరీక్షలు మరియు చికిత్సపై అవగాహన సామాజిక బాధ్యత మరియు ప్రజల పాల్గొనిక ప్రోత్సాహం హెచ్ ఐ వి జీవిస్తున్నవారి పట్ల అపహాస్యం, వివక్ష నిర్మూలనప్రారంభ నిర్ధారణ మరియు యాంటిరెట్రోవైరల్ థెరపీ అందుబాటుకు ప్రాధాన్యం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం %–% 2025 యొక్క అంతర్జాతీయ థీమ్:

"సమాన ప్రాప్యత: ఆరోగ్యం, హక్కులు మరియు అందరికీ ఆశ."ఽ ఈ విషయాన్ని కార్యక్రమం అంతటా ప్రతిధ్వనింపజేయబడింది మరియు సమాన ఆరోగ్య హక్కులు, మానవ గౌరవం, మరియు వివక్ష రహిత సమాజ నిర్మాణం పట్ల కట్టుబాటు వ్యక్తమైంది. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ హెచ్ ఐ వి/ ఏ ఐ డి ఎస్ పై అవగాహన కార్యక్రమాలు కొనసాగించేందుకు అందరినీ ఆహ్వానించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై ర్యాలీ




**ఎల్లారెడ్డి, డిసెంబర్–1(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవ పథకం జంతుశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఎయిడ్స్ దినోత్సవంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు లకు ఎయిడ్స్ వ్యాధి గురికాకుండా జాగ్రత్తలు, సూచనలు ఇచ్చారు. అంతేకాకుండా మన చుట్టూ ఉన్న ప్రజలకు ఎయిడ్స్ పై అవగాహనా కల్పించే బాధ్యత యువత అయినా నేటి విద్యార్థులదే అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సైన్స్ విభాగం అధిపతి డా. బుద్దె అరుణ్ కుమార్, సీనియర్ అధ్యాపకులు అమరేశం ప్రభాకర్ రావు, ఎన్ఎస్ఎస్ యూనిట్ కార్యక్రమ అధికారులు చంద్రకాంత్, రాణి, అధ్యాపకులు డాక్టర్ గంగారెడ్డి, డాక్టర్ సిద్దురాజు, కృష్ణ ప్రసాద్, డాక్టర్ గోదావరి, శశిధర్, రాజు,సంతోష్, , సురేష్ రెడ్డి, సంగీత, కీర్తి స్వప్న, కిరణ్ కుమార్, మొయిన్,మహమూద్ మరియు వసంత లక్ష్మి సూపరెంటెంట్ ,నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో రోడ్డు భద్రత - మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన

**గాంధారి, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి)**

గాంధారి ఏకలవ్య మోడల్ స్కూల్‌లో సోమవారం రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణ మరియు ప్రథమ చికిత్సపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎంబీఐలు మధుకర్, స్నిగ్ధ, శ్రవణ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలలో "గోల్డెన్ అవర్స్" ప్రాముఖ్యతను వివరించి, ప్రమాద స్థలంలో ప్రథమ చికిత్స ప్రాణాలను రక్షించగలదని స్పష్టం చేశారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి విద్యార్థి బాధ్యత వహించాలని సూచించారు. తోటి విద్యార్థులు మాదకద్రవ్యాల బానిసలుగా మారిన పరిస్థితి తెలిసిన వెంటనే అధ్యాపకులకు తెలియజేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ సురేష్ మాట్లాడుతూ, విద్యార్థులు ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించాలని, వీటివల్ల రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




### ఘనంగా సిద్దాపూర్ తాండలో శ్రీ శ్రీ శ్రీ శివపంచాతన సాహిత దుర్గాదేవి ఆలయ

# ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం ప్రారంభం



**గాంధారి, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి)**

సిద్దాపూర్ తాండలో శ్రీ శ్రీ శ్రీ శివ పంచాయతన సాహిత దుర్గాదేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం సోమవారం రోజు భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా ప్రారంభమైంది. ఉదయం ప్రత్యేక పూజలు, హోమాలు, దేవాలయ అలంకరణలతో మహోత్సవాలకు శుభారంభం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు, అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన సేవలు నిర్వహించనున్నట్టు తెలిపారు. మహోత్సవాలకు ముఖ్య అతిథులుగా లింబాజి మహారాజ్, బాలయోగి కృష్ణ మహారాజ్, మంగల్ చంద్ మహారాజ్, రామ్ సింగ్ మహారాజ్, సూరజ్ మహారాజ్, దారియావ్ సింగ్ మహారాజ్, మోతిలాల్ మహారాజ్, పరశురామ్ మహారాజ్ తదితరులు హాజరు కానున్నట్టు సరిచంద్ మహారాజ్ వివరించారు. మహోత్సవాలలో పాల్గొనే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తాగునీరు, లైటింగ్, పార్కింగ్, అన్నదాన




కార్యక్రమాలు, సేవా దళాలు తదితర సదుపాయాలను?గా ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మహోత్సవం గ్రామానికి ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకువస్తోందని, అన్ని తాండాల ప్రజలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై బోలే నాథ్, దుర్గాదేవి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది. మొదటి రోజు సందర్భంగా మహిళలు, పురుషులు లాభనా ఖేల్ కుద్ నృత్యంతో, సంప్రదాయ లాభనా వేషధారణలో భక్తి నృత్యాలు ప్రదర్శించి మహోత్సవ వేదికను కళాత్మకంగా అలరించారు.

## గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం

**బిక్కనూరు, డిసెంబర్ 1( ప్రజాజ్యోతి)**

మండలంలోని సిద్ధ రామేశ్వర నగర్ లో గల తెలంగాణ గురుకుల పాఠశాల మరియు కాలేజీ నందు వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి దివ్య అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించాలని ఆమె సూచించారు అనంతరం హాస్టల్ లోని డైనింగ్ హాల్, కిచెన్లను పరిశీలించి పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ప్రిన్సిపల్ రఘు, వైస్ ప్రిన్సిపల్ బి కిషన్, మరియు మండల విస్తరణాధికారి వెంకటరమణ, హెల్త్ సూపర్వైజర్ రాజు, మరియు ఉపాధ్యాయ, వైద్య బృందం పాల్గొన్నారు.






# అవినీతి అంతం, అభివృద్దే నా లక్ష్యం

## –సర్పంచ్ అభ్యర్థి సంబేటి సుమన్.

**ధర్పల్లి: డిసెంబర్/1 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లాధర్పల్లి లో ఇప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి పీఠాన్ని ఎక్కిన వారు మాటలు తప్ప చేతల్లో అభివృద్ధిని చూపించలేదని, తనను గెలిపిస్తే ధర్పల్లి గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థిగా సంబేటి సుమన్ నామినేషన్ సోమవారం నాడు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధర్పల్లి నిజమైన అభివృద్ధి కోసం ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. తన విజయం వ్యక్తిగత గెలుపు కాదని,అభివృద్ధికి ప్రజల ఆశయాలకు ప్రతీకగా భావిస్తానని తెలిపారు. ధర్పల్లి లో ప్రధానంగా పరిష్కారం కావాల్సిన సమస్యలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతానని చెప్పారు. అన్ని కాలనీలలో మౌలిక సౌకర్యాల కల్పన, పరిసరాల శుభ్రత,కాలువల విస్తరణ, రోడ్ మరమ్మతులు, ముంపు నివారణ చర్యలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని అన్నారు. ప్రజలే తన బలం అని నమ్ముతున్నానని, వారి నమ్మకమే విజయం దిశగా నడిపిస్తుందని సంబేటి సుమన్ ఆశాబావాన్ని వ్యక్తపరిచారు. ఎవరి ఒత్తిడులూ, ఎలాంటి రాజకీయ స్వార్థాలూ లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా ధర్పల్లి గ్రామాభివృద్ధి, ప్రజలకు నిస్వార్థ సేవ అందించడమే తన లక్ష్యమని పునరుద్ఘటించారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ యువనాయకులు మేధావులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకువెళతా

## సర్పంచ్ అభ్యర్థి అరటి రఘు

**ఇందల్వాయి డిసెంబర్/1 (ప్రజా జ్యోతి న్యూస్)**

ఇందల్వాయి మండలంలోని చంద్రాన్ పల్లి గ్రామానికి చెందిన అరటి రఘు గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థిగా అరటి రఘు నామినేషన్ సోమవారం నాడు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చంద్రాయన్ పల్లి నిజమైన అభివృద్ధి కోసం ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. తన విజయం వ్యక్తిగత గెలుపు కాదని,అభివృద్ధికి ప్రజల ఆశయాలకు ప్రతీకగా భావిస్తానని తెలిపారు. చంద్రాయన్ పల్లిలో ప్రధానంగా పరిష్కారం కావాల్సిన సమస్యలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతానని చెప్పారు. అన్ని కాలనీలలో మౌలిక సౌకర్యాల కల్పన, పరిసరాల శుభ్రత,కాలువల విస్తరణ, రోడ్ మరమ్మతులు, ముంపు నివారణ చర్యలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని అన్నారు. ప్రజలే తన బలం అని నమ్ముతున్నానని, వారి నమ్మకమే విజయం దిశగా నడిపిస్తుందని అరేటి రఘు ఆశాబావాన్ని వ్యక్తపరిచారు. ఎవరి ఒత్తిడులూ, ఎలాంటి రాజకీయ స్వార్థాలూ లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా చంద్రాయన్ పల్లి గ్రామాభివృద్ధి, ప్రజలకు నిస్వార్థ సేవ అందించడమే తన లక్ష్యమని పునరుద్ఘటించారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో ప్రత్యూష నన్ను ప్రత్యేకంగా బలపరిచిన వారు సంజీవరెడ్డి ఏ నర్సయ్య కిష్టయ్య. సాయిలు. ఆశన్న పాల్గొన్న గ్రామ యువనాయకులు మేధావులు పాల్గొన్నారు.



# నిజమైన అభివృద్ధి కోసం ప్రజలు తమకు మద్దతు ఇవ్వండి

## సర్పంచ్ అభ్యర్థి శెట్టి బిరిష్

**ఇందల్వాయి డిసెంబర్/1 (ప్రజా జ్యోతి న్యూస్)**

ఇందల్వాయి మండలంలోని తిరుమన్ పల్లి గ్రామానికి చెందిన శెట్టి బిరీష్ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థిగా శెట్టి బిరీష్ నామినేషన్ సోమవారం నాడు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తిరుమన్ పల్లి నిజమైన అభివృద్ధి కోసం ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. తన విజయం వ్యక్తిగత గెలుపు కాదని,అభివృద్ధికి ప్రజల ఆశయాలకు ప్రతీకగా భావిస్తానని తెలిపారు. తిరుమన్ పల్లి లో ప్రధానంగా పరిష్కారం కావాల్సిన సమస్యలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతానని చెప్పారు. అన్ని కాలనీలలో మౌలిక సౌకర్యాల కల్పన, పరిసరాల శుభ్రత,కాలువల విస్తరణ, రోడ్ మరమ్మతులు, ముంపు నివారణ చర్యలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని అన్నారు. ప్రజలే తన బలం అని నమ్ముతున్నానని, వారి నమ్మకమే విజయం దిశగా నడిపిస్తుందని శెట్టి బిరీష్ ఆశాబావాన్ని వ్యక్తపరిచారు. ఏవరి ఒత్తిడులూ, ఎలాంటి రాజకీయ స్వార్థాలూ లేకుండా తిరుమన్ పల్లి గ్రామాభివృద్ధి, ప్రజలకు నిస్వార్థ సేవ అందించడమే తన లక్ష్యమని పునరుద్ఘటించారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కురుమ మల్లేష్ నరసయ్య పాల్గొన్న గ్రామ యువనాయకులు మేధావులు పాల్గొన్నారు.



## ఘనంగా పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు

**ఇందల్వాయి, డిసెంబర్ 01,( ప్రజా జ్యోతి న్యూస్):**

తెలంగాణ తొలి అమరుడైన పోలీస్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని లింగాపూర్ స్టేజ్ వద్ద పోలీస్ కిష్టయ్య విగ్రహానికి ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు కరాటే రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన పోలీస్ కిష్టయ్య వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ముదిరాజులను బిసి–డి నుండి బీసీ ఏలోకి మార్చాలని ఆయన తెలిపారు. ముదిరాజుల పట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల అధ్యక్షుడు మొచ్చే గోపాల్, లోకాని గంగాధర్, మొచ్చే స్వామి, అశోక్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద వాల్గోట్‌లో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా నారబోయిన స్రవంతి శ్రీనివాస్ నామినేషన్



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 1 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామంలో స్థానిక రాజకీయాలకు కొత్త ఊపు వచ్చింది. బిఆర్ఎస్ పార్టీ నుంచి సర్పంచ్ అభ్యర్థిగా మాజీ ఎంపీటీసీ నారబోయిన స్రవంతి శ్రీనివాస్ సోమవారం ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ ప్రజల ఆశీర్వాదాలు, కుటుంబ సభ్యుల మద్దతు, బిఆర్ఎస్ కార్యకర్తల ఐక్యత మధ్య నామినేషన్ వేడుక ఉత్సాహంగా సాగింది.

గ్రామంలో జరిగిన ర్యాలీ తరహా నడకతో నామినేషన్ కేంద్రానికి చేరుకున్న స్రవంతి శ్రీనివాస్, గ్రామాభివృద్ధి సంకల్పాన్ని ప్రతిబింబించేలా తన పత్రాలను సమర్పించారు. గ్రామంలో రోడ్లు, నీటి సౌకర్యాలు, పేద కుటుంబాల సంక్షేమం, యువతకు ఉపాధి వంటి అంశాలపై ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి తమ మద్దతును తెలియజేశారు. గ్రామం మొత్తానికి ఎన్నికల జోరు అందుకున్నట్టు ఈ కార్యక్రమం స్పష్టమైన సందేశం ఇచ్చింది.

## హుస్సేన్ నగర్‌లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా జీల మల్లేష్ నామినేషన్

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 1 (ప్రజా జ్యోతి)**



సిరికొండ మండలం హుస్సేన్ నగర్ గ్రామంలో స్థానిక రాజకీయాలు వేడెక్కుతున్న వేళ, కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్ అభ్యర్థిగా జీల మల్లేష్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ ప్రజల మద్దతు, పార్టీ నాయకుల ఐక్యత మధ్య నామినేషన్ ప్రక్రియ ఉత్సాహంగా సాగింది.

జీల మల్లేష్ నామినేషన్ కేంద్రానికి గ్రామస్తులతో కలిసి ర్యాలీ రూపంలో చేరుకున్నారు.గ్రామాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని తన ప్రణాళికలను ప్రజలకు వివరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, యువత అభివృద్ధి, పేదల సంక్షేమం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.కార్యక్రమంలో దుమాల గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, యువకులు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొని జీల మల్లేష్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. హుస్సేన్ నగర్‌లో ఈ నామినేషన్‌తో ఎన్నికల రంగం సందడి మొదలయ్యింది.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

ఇందల్వాయి, డిసెంబర్ 01,( ప్రజా జ్యోతి న్యూస్ ):

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా బాదావత్ పండరి %o/శి% తార్య వయసు (50) సంవత్సరాలు కులం లంబాడ, వృత్తి వ్యవసాయం మధ్యాహ్నం సమయంలో 20 ఫీట్ల సలాకను పొలానికి వెళ్ళగా అడ్డుగా ఉండని అ సలకను పక్కకు తీసి వేరే దగ్గర పెడుతుండగా ప్రమాదవశత్తు 11%నిజ% వైర్లకు తగిలి విద్యుత్ షాక్ తగిలి క్రిందపడిపోవడంతో వెంటనే 108 అంబులెన్సు లో నిజామాబాదు మనోరమ ఆసుపత్రి కి తరలించ్చినట్లు కుటుంబికులు తెలిపారు. అందదా 2:00 గంటల సమయంలో చనిపోయాడని డాక్టర్ లు తెలుపగా. భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్. ఐ సందీప్ తెలిపారు.

